# S-19-A

# మధ్యంతర పరీక్షలు (2018 - 19)

## సాంఘికశాస్త్రం

## పార్టు - ఎ & బి

తరగతి : 8 (గరిష్ఠ మార్కులు: 80) సమయం: 2.45 గం॥

విద్యార్థులకు సూచనలు :

1. ప్రశ్నాపత్రంలో (పార్ట్ ఎ , బి) రెండు విభాగాలుంటాయి.
2. పరీక్ష ప్రారంభంలోనే పార్ట్ - ఎ తో పాటు పార్ట్ - బి పేపరు కూడా ఇవ్వబడుతుంది.
3. ప్రశ్నపత్రము (పార్ట్ ఎ & బి) చదువుకోవడానికి 15ని.లు జవాబులు రాయడానికి 2.30ని సమయం ఉంటుంది.
4. పార్ట్-ఎ లోని ప్రశ్నలకు సమాధానాలు సమాధాన పత్రంలోనే రాయాలి. పార్ట్-బి లో ప్రశ్నలకు సమాధానాలు ప్రశ్న పత్రంలోనే రాయాలి.
5. పార్టు - ఎ లో మూడు సెక్షన్లు ఉంటాయి.
6. అన్ని ప్రశ్నలకు సమాధానాలు రాయాలి.
7. సమాధానాలు స్పష్టంగా రాయాలి.
8. సెక్షన్-3 లో మాత్రమే అంతర్గత ఎంపిక ఉంటుంది.

మార్కులు : 60 పార్టు - A సమయం: 2 గం॥

### విభాగం - I

గమనిక : 1. అన్ని ప్రశ్నలకు జవాబులు వ్రాయండి. 4 × 2 = 8 మా ॥

2. ప్రతి ప్రశ్నకు 2 మార్కులు.

1. బైబిల్ ప్రభావంతో తయారుచేయబడిన ప్రపంచ పటాలలో ఆసియా ఖండం పెద్దదిగాను, ముఖ్యమైనదిగాను భావించబడింది. ఎందుకు ?
2. భూ ఉపరితలంపై ప్రధాన శక్తి వనరు ఏది ?
3. ఈ నెలలో (సెప్టెంబరులో) రేయింబవళ్ళు కాలవ్యవధులు సమానంగా ఎప్పుడు ఉంటాయి ? ఎందుకు ?
4. మిమ్మల్ని ఆశ్చర్యానికి గురిచేస్తున్న ధృవప్రాంతపు ఏదైనా ఒక అంశాన్ని తెలపండి.

P.T.O

## విభాగం - II

గమనిక : 1. అన్ని ప్రశ్నలకు జవాబులు వ్రాయాలి. 5 × 4 = 20 మా ||

2. ప్రతి ప్రశ్నకు 4 మార్కులు

5. సీడెడ్ జిల్లాలని వేటినంటారు ? అవి బ్రిటీష్ వారికి ఎందుకు అప్పగించబడ్డాయి ?
6. ఈ సంవత్సరం మీ ప్రాంతంలో రైతులు ఎదుర్కొంటున్న ఏవైనా రెండు సమస్యలను పేర్కొనండి.
7. మీ అభిమాన జాతీయ నాయకుడెవరు ? ఎందుకు ?
8. క్రింది సమాచారం ఆధారంగా దిగువ ప్రశ్నలకు జవాబులివ్వండి.

2011 లెక్కల ప్రకారం జనసాంద్రత

| | |
|---|---|
| భారతదేశం | 382 |
| బీహార్ | 1106 |
| అరుణాచల్‌ప్రదేశ్ | 17 |
| ఆంధ్రప్రదేశ్ (+ తెలంగాణా) | 308 |

a) భారతదేశంలో అత్యధిక జనసాంద్రత గల రాష్ట్రమేది ?

b) 'జనసాంద్రత' అనగానేమి ?

9. పటాలలో భూ ఆచ్ఛాదన, భూ వినియోగాన్ని వివిధ రంగులతో సూచిస్తారు.

క్రింది రంగులు వేటిని సూచిస్తాయో తెలపండి.

a) ముదురు ఆకుపచ్చ b) గోధుమ/మట్టిరంగు c) పసుపు పచ్చ d) నలుపు

## విభాగం - III

గమనిక : 1. అన్ని ప్రశ్నలకు జవాబులు వ్రాయండి. 4 × 8 = 32 మా ||

2. ప్రతి ప్రశ్నకు అంతర్గత ఎంపిక కలదు. వాటినుండి ఒకటి ఎంపిక చేసుకొని వ్రాయాలి.

3. ప్రతి ప్రశ్నకు 8 మార్కులు

10. చీరాల-పేరాల ఉద్యమం అనగానేమి ? వివరించండి.

(లేదా)

భూచలనాల ఫలితాలను వివరించండి.

11. "సౌరవిద్యుత్ వినియోగం థర్మల్ విద్యుత్‌ను వినియోగించడం కంటే మంచిది" – ఈ స్టేట్‌మెంట్‌తో ఏకీభవిస్తారా? మీ జవాబును సమర్థించుకోండి.

(లేదా)

క్రింది పేరాగ్రాఫ్ చదివి వ్యాఖ్యానించండి.

"రౌలట్ సత్యాగ్రహంలో బ్రిటిషు పాలనకు వ్యతిరేకంగా హిందువులు, ముస్లింలు కలిసి పోరాడేలా కృషి చేశారు. మహాత్మాగాంధీ కూడా ఇదే పిలుపునిచ్చాడు. – "భారతదేశం అంటే అది ఇక్కడ నివసిస్తున్న హిందువులు, ముస్లింలు, ఇతర మతాల వారందరిదీ" అని ఎప్పుడూ అంటూ ఉండేవాడు. న్యాయమైన కోరికలకు హిందువులు, ముస్లింలు ఒకరికొకరు మద్దతు ఇవ్వాలని అతడు భావించాడు".

12. క్రింది సమాచారాన్ని పరిశీలించి దిగువ ఇవ్వబడిన ప్రశ్నలకు జవాబులివ్వండి.

ఎస్కిమోల ఇళ్ళు :

| | |
|---|---|
| పశ్చిమ అలస్కా | చెక్క చట్రాల మీద వాల్‌రస్ చర్మం కప్పిన గుడారాలు |
| ఉత్తర అలస్కా | దుంగలు, తిమింగలం పక్కటెముకలతో ఇళ్ళు |
| గ్రీన్‌లాండ్ | రాతి పలకలతో ఇళ్ళు |
| తూర్పు, మధ్య ప్రాంతాలు | మంచు ఇళ్ళు |

1. పక్కటెముకలతో ఇళ్ళు ఎక్కడ నిర్మించబడతాయి ?
2. ఉత్తర అలస్కాలోని ఇళ్ళను 'ఇగ్లూలు' అని పిలవవచ్చా ? ఎందుకు ?
3. గ్రీన్‌లాండ్‌లో ఎస్కిమోలు ఎటువంటి ఇళ్ళలో నివసిస్తారు?
4. టండ్రాప్రాంతాలలో ఎవరు నివసిస్తారు ?


(లేదా)

క్రింది సమాచారం ఆధారంగా దిగువ ఇవ్వబడిన ప్రశ్నలకు జవాబులివ్వండి.

"బెంగాల్ విభజించబడిన 1905 అక్టోబర్ 16ను విషాదదినంగా పాటించారు. ఆ రోజు బెంగాల్‌లో ఎవరూ వంట చేయలేదు. దుకాణాలన్నీ మూసివేశారు. కలకత్తాలో హర్తాళ్ ప్రకటించారు. ప్రజలు గంగానదిలో స్నానం చేసి 'వందేమాతరం' పాడుతూ వీధుల్లో ఊరేగారు. బెంగాల్‌లో రెండు భాగాల ఐక్యతకు చిహ్నంగా ప్రజలు ఒకరికొకరు రాఖీ కట్టుకున్నారు.

1. వందేమాతరం ఉద్యమం ఏ సంవత్సరంలో ప్రారంభమయింది ?
2. బెంగాల్ యొక్క రాజధాని నగరమేది ?
3. కలకత్తా ఏ నది ఒడ్డున నెలకొని ఉన్నది ?
4. ప్రతి ఉదయం పాఠశాల ప్రార్థనలో 'వందేమాతరం' పాడతాము. 'వందేమాతరం' అను మాటకు అర్థమేమి ?


13. భారతదేశ అవుట్‌లైన్ పటంలో భారత జాతీయోద్యమంతో సంబంధం ఉన్న ఏవైనా 4 నగరాలను గుర్తించండి.



(లేదా)

ప్రపంచ పటంలో క్రింది వానిని గుర్తించండి.

1. బ్రిటన్ 2. ఫ్రాన్స్ 3. రష్యా 4. జర్మనీ



Regd. No. [ ] **S-19-B** Marks : [ ]

# మధ్యంతర పరీక్షలు (2018 - 19)

## సాంఘికశాస్త్రం

**(తెలుగు మాధ్యమం)**

**పార్టు - బి**

తరగతి : 8 (గరిష్ఠ మార్కులు: 20) సమయం : 30 ని॥

| విద్యా ప్రమాణాలు | AS$_1$ | | | | | AS$_2$ | AS$_3$ | | AS$_4$ | | AS$_5$ | | AS$_6$ | మొత్తం | గ్రేడు |
|---|---|---|---|---|---|---|---|---|---|---|---|---|---|---|---|
| కేటాయించిన మార్కులు | | | | | | | | | | | | | | | |
| ప్రశ్నల సంఖ్య | 1 | 2 | 5 | 10 | 14-29 | 11 | 7 | 12 | 3, 6 | 30-31 | 9 | 13 | 4, 8, 32 - 33 | | |
| పొందిన మార్కులు | | | | | | | | | | | | | | | |
| మొత్తం | | | | | | | | | | | | | | | |

విద్యార్థి పేరు : .................................................... క్రమ సంఖ్య : ....................

విద్యార్థులకు సూచనలు :

1. అడిగిన ప్రశ్నకు తగిన సమాధానం బ్రాకెట్లలో గుర్తించండి.
2. 'పార్ట్-బి' సమాధానాలు ఈ ప్రశ్నాపత్రంనందే వ్రాసి పార్ట్-ఎ సమాధాన పత్రమునకు జతచేసి ఇవ్వవలెను.
3. ప్రతి ప్రశ్నకు 1 మార్కు
3. అన్ని ప్రశ్నలకు సమాధానాలు వ్రాయండి. **20 × 1 = 20**

14. ఇప్పటికి అందుబాటులో ఉన్న అతి పురాతన పటాలను తయారుచేసిన వారు [ ]
    ఎ) సుమేరియన్‌లు బి) గ్రీకులు
    సి) అరబ్బులు డి) చైనీయులు
15. గ్రీకుల పటాలలో ఈ ఖండం చూపబడలేదు. [ ]
    ఎ) ఆసియా బి) ఐరోపా సి) ఆస్ట్రేలియా డి) ఆఫ్రికా
16. డచ్ దేశ పటాల తయారీదారుల పితామహుడు [ ]
    ఎ) హెకేటియస్ బి) మెర్కేటర్ సి) అనాక్సిమాండర్ డి) టాలమీ

17. విలియం లాంబ్టన్ సర్వే 'చెన్నై'లో మొదలయింది. ఎందుకనగా ? [ ]

ఎ) అది రాజధాని నగరం కనుక బి) అది సముద్ర తీర నగరం కనుక

సి) అది భూమధ్యరేఖకు దగ్గరగా ఉంది కనుక

డి) అది సముద్ర నగరం కనుక

18. ఇక్కడ శీతాకాలం ఉండదు. [ ]

ఎ) ఇండోనేషియా బి) సింగపూర్

సి) ఎ మరియు బి డి) ఏదీకాదు

19. క్రింది వానిలో 'అతివాది' కానివారు ? [ ]

ఎ) లాలాలజపతిరాయ్ బి) బిపిన్ చంద్రపాల్

సి) దాదాబాయ్ నౌరోజీ డి) బాలగంగాధర తిలక్

20. భూమధ్యరేఖకు పూర్తిగా దక్షిణంగా ఉన్న ఖండము [ ]

ఎ) ఆసియా బి) ఐరోపా

సి) ఆస్ట్రేలియా డి) ఉత్తర అమెరికా

21. భూమి యొక్క అక్షము ఎన్ని డిగ్రీల మేర వంగి ఉంటుంది ? [ ]

ఎ) 23.5 బి) 66.5 సి) 45 డి) 90

22. అయనరేఖల మధ్యగల మండలము : [ ]

ఎ) సమశీతోష్ణ మండలము బి) ఉష్ణమండలము

సి) ధృవమండలము డి) ఏదీకాదు

23. సూర్యుడు నేరుగా మకరరేఖ మీద ప్రకాశించు రోజు [ ]

ఎ) జూన్ 21 బి) డిసెంబర్ 22 సి) మార్చి 21 డి) జనవరి 1

24. సంవత్సరమంతా గడ్డకట్టి ఉండే సముద్రము [ ]

ఎ) ఆర్కిటిక్ బి) అట్లాంటిక్ సి) పసిఫిక్ డి) హిందూ మహాసముద్రం

25. 'టండ్రా' అను పదమునకు అర్థము [ ]

ఎ) చాలా చలిగా ఉండే ప్రాంతము బి) చెట్లు లేని ప్రాంతము

సి) ఎస్కిమోల ప్రాంతము డి) వృద్ధి-పతనము

జతపరచండి (26–29)

| | | | |
|---|---|---|---|
| 26. శాశ్వత శిస్తు నిర్ణయ పద్ధతి | ( ) | A) A.O. హ్యూమ్ |
| 27. రైత్వారీ పద్ధతి | ( ) | B) మౌంట్‌బాటెన్ |
| 28. చిట్టచివరి వైస్రాయ్ | ( ) | C) థామస్ మన్రో |
| 29. కాంగ్రెస్ పార్టీ | ( ) | D) కార్న్‌వాలీస్ |

30. అర్ధరాత్రి సూర్యుని దేశము [ ]

ఎ) నార్వే బి) జపాన్ సి) ఇండోనేషియా డి) U.S.A.

31. భూమిపై ఇప్పటివరకు నమోదైన అత్యధిక ఉష్ణోగ్రత [ ]

ఎ) 57.8°C బి) 77.8°C సి) 97.8°C డి) 157.8°C

32. "చేయండి లేదా చావండి" అను నినాదాన్ని ఇచ్చినది ? [ ]

ఎ) గాంధీజీ బి) అంబేద్కర్

సి) సుభాష్ చంద్రబోస్ డి) పటేల్

33. కాంగ్రెస్ ప్రతినిధి (డెలిగేట్) అయిన మొట్టమొదటి మహిళా గ్రాడ్యుయేట్ [ ]

ఎ) కాదంబరి గంగూలీ బి) సరోజినీ నాయుడు

సి) విజయలక్ష్మీ పండిట్ డి) దుర్గాబాయ్ దేశ్‌ముఖ్